**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:25 | సోమవారం అక్టోబర్ 12, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

## ఎఫ్-35పై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు

- ఎఫ్-35పై అమెరికాకు ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ చురకలు.
- భారత అధికారులను ఎఫ్-35 దగ్గరకు కూడా రానివ్వరని వ్యాఖ్య.
- ఎఫ్-35 విక్రయంపై అమెరికా నుంచి అధికారిక ప్రతిపాదన రాలేదని వెల్లడి.
- సుఖోయ్ ఎస్‌యూ-57 విమానాలను భారత్‌కు ఇచ్చేందుకు రష్యా సిద్ధం.
- ఎస్‌యూ-57 కొనుగోలుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్న ఐఏఎఫ్ చీఫ్.

అధునాతన ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. అయినప్పటికీ ఈ విషయంలో ఒప్పందం కుదరకపోవడంపై భారత వైమానిక దళం చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పూర్‌లో జరిగిన 'తరంగ్ శక్తి-2026' ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ.. అమెరికాకు చెందిన ఎఫ్-35 యుద్ధవిమానాల దగ్గరకు కూడా భారత అధికారులను ఆ దేశ సిబ్బంది రానివ్వరని వ్యాఖ్యానించారు. కానీ, దానిని భారత్‌కు విక్రయించడం గురించి మాత్రం మాట్లాడుతుంటుందని అమెరికాకు చురకలు అంటించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసినప్పుడు యూఎస్ పసిఫిక్ ఎయిర్ ఫోర్సెస్ కమాండర్ జనరల్ కెవిన్ ఆయన పక్కనే ఉండడం గమనార్హం. తమ ఐదో తరం ఫీ-35 యుద్ధ విమానాలను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా ఏదైనా అధికారిక ప్రతిపాదన చేసిందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఐఏఎఫ్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫీ-35 విషయంలో అగ్రరాజ్యం నుంచి ఎటువంటి అధికారిక ప్రతిపాదన అందలేదని స్పష్టం చేశారు.

2లో▸

## మరణ వార్తను దీప్తికు వెంటనే చెప్పాం.

వీడియో విడుదల చేసిన ఢిల్లీ పోలీసులు



2లో▸

- దీప్కే నానమ్మ మరణవార్తపై ఢిల్లీ పోలీసుల వీడియో.
- వెంటనే సమాచారం ఇచ్చామని పోలీసుల వెల్లడి.
- అంత్యక్రియలకు వెళ్లేందుకు సాయం ఆఫర్.
- సాయాన్ని దీప్కే తిరస్కరించారని ప్రకటన.
- విమానంలో దీప్కేను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

## వైల్డ్‌లైఫ్ పార్క్

ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి..



2లో▸

- పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు.
- ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో చోటుచేసుకుంది.

## ఢిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్



2లో▸

- ఢిల్లీలో సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల నిరసన.
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనకారుల అరెస్ట్.
- సీఈసీపై సీజేఐకి లేఖ రాసిన ఖర్గే, రాహుల్ గాంధీ.
- సోమవారం సీజేఐతో కాంగ్రెస్ నేతల భేటీ.

## ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..: రామచందర్‌రావుకు పొన్నం సవాల్



హైదరాబాద్: ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన సవాల్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తానని.. తేదీ, సమయం చెప్పాలని సవాల్ విసిరారు 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయన్నారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని.. అంతేగానీ ఓటు కోసం కొట్లాడేవారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.

## డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి




- గోవా డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా మారింది: రేవంత్‌రెడ్డి.
- గోవాలో భూములు అన్యాక్రాంతమవుతున్నాయని విమర్శ.
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారని ఆరోపణ.
- పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లు తొలగిస్తున్నారని వ్యాఖ్య.
- మూడోసారి బీజేపీని నమ్మి మోసపోవద్దని

2లో▸

## ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలి

ఇందుకు రాజ్యాంగ సవరణ జరగాలి



- రాజ్యాంగ సవరణ కోసం మనమంతా పోరాడాలి
- ఈ దేశంలో ఉన్న కమిషన్లన్నీ అడ్వయిజరీ బాడీలుగానే మిగిలిపోయాయి
- కంపీటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా, ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాలు ఎస్సీ కమిషన్ కు ఉండాలి
- ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

2లో▸

## విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:



అమరావతి: ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇక్కడ జరిగే సరస్ మేళా.. దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, మంత్రులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. విజయవాడ ఉత్సవ్ 2.0లో సెలబ్రేషన్, ట్రెడిషన్ ఉండాలని, దేవాదాయ, పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

పేజి 2లో ▶

## అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది: చిరంజీవి



2లో▸

# సంపాదకీయం

## సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంటేనే!

ఏది నిజం? ఏది అబద్ధం! అని ఎవరు చెప్పాలి? ఎవరి మాటలు నమ్మాలి? ఇంత పెద్ద దేశంలో ఏది సత్యమో? ఏది అసత్యమో? చెప్పగలిగే వ్యవస్థే లేదా? ప్రజలలో విశ్వాసం నింపగలిగే వ్యవస్థ ఒక్కటి కూడా మిగలలేదా? ప్రభుత్వాలకు భయపడుతూనో లేక ప్రభుత్వాలను తిట్టుకుంటూనో బతికేయాలా? ఓటర్ల జాబితా నిశిత పరిశీలన పేరిట ఓట్ల చోరీ జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం ఉందా? ఈ అంశంపై ప్రభుత్వంగానీ, ఎన్నికల కమిషన్‌గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? ఆందోళనలతో దేశ రాజధాని అట్టుడుకుతున్నప్పటికీ న్యాయ వ్యవస్థ సైతం ఎందుకు మౌనంగా ఉంటోంది? ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును చోరీ చేస్తున్నారని ఆరోపిస్తున్నప్పుడు అందులో నిజం ఉందో లేదో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలకు లేదా? దేశ ప్రజలను వేధిస్తున్న ప్రశ్నలు ఇవి! ఎస్ఐఆర్ విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు వివాదం ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నకు కూడా సమాధానం లభించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో అటు ప్రతిపక్ష పార్టీలు, ఇటు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోవడం ఏమిటి? తాము ఆదేశాలు ఇవ్వకపోయినా ఫాం--6లో మార్పులు చేశారని స్వయంగా సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ... ఆ విషయమై దేశ ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా? దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయని ఒక ఆంగ్ల పత్రిక వార్త ప్రచురించే వరకు ఓటు చోరీ అంశాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నిక సందర్భంగా ఈ ప్రక్రియపై చర్చ తీవ్రంగా వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించి స్వయంగా కోర్టులో వాదించారు. అయితే ఓటర్లను అక్రమంగా తొలగిస్తున్నారన్న ఆధారాలు ఉంటే మళ్లీ తమను ఆశ్రయించవచ్చునని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లను ఎన్నికల తర్వాత మళ్లీ జోడించినట్టుగా వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్షాల ఆరోపణలకు బలం చేకూరినట్టయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రతిపక్షాలతో కాక్రోచ్ జనతా పార్టీ కూడా స్వరం కలిపింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా జ్ఞానేశ్ కుమార్ అనే ఒక్క వ్యక్తి అనుకుంటే 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించగలరా? ఇంత పెద్ద దేశంలో, ఎన్నికల కమిషన్ అజమాయిషీలో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. జ్ఞానేశ్ కుమార్ కోరుకున్నంత మాత్రాన వాళ్లందరూ తప్పుడు పనులు చేయడానికి సిద్ధపడతారా?

సందట్లో సడేమియా అన్నట్టుగా 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా ఫలితాలు తారుమారు అయ్యాయని కొందరు ఆరోపించడం మొదలెట్టారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు ఉంటే ప్రజల్లో అశాంతి ఏర్పడదా? 'దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయమను' అన్న చందంగా కొంత మంది స్వరం కలిపారు. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకుందాం! ఆ రాష్ట్రంలో కూడా ఎన్నికల విధుల్లో లక్షలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు వైసీపీ అభిమానులు కూడా ఉంటారు కదా? ఉన్న ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఓట్లు పోలైనట్టుగా రికార్డులు సృష్టించినా, ఈవీఎంలలో మార్పులు చేసినా వైసీపీ అభిమానులు ఊరుకుంటారా? ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేయడం మనకు తెలిసిందే. ఇప్పుడు సరికొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓట్లు ఎన్ని? పోలైన ఓట్లు ఎన్ని? అన్నది సరిచూసుకొని ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు ఓట్ల రిగ్గింగ్ జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈవీఎంల వాడకం మొదలయ్యాక రిగ్గింగ్ ఆరోపణలు తెరమరుగయ్యాయి. అయితే ఓడిన పార్టీలు ఫలితాలు వెలువడిన తర్వాత ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని కొద్ది రోజులు ఆరోపించి, ఆనక మౌనంగా ఉండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ ప్రజా తీర్పును తారుమారు చేశారన్న వాదనలు మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సహా ఆయనకు మద్దతు ఇస్తున్న వారందరూ ఈ వాదనలను నమ్ముతున్నారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించారన్న వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు. బటన్లు నొక్కడం ద్వారా జగన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని ఇలాంటి వారంతా బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోలేదనేదాకా ప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజకీయ పార్టీలు ఏవేవో చెబుతుంటాయి. నిజానికి వారు కూడా తమ వాదనలను సీరియస్‌గా తీసుకోరు. అయితే మేధావులు, తటస్థ వాదులమని చెప్పుకొనేవారు కూడా ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. 2019 ఎన్నికల తర్వాత ఓటమి నెపాన్ని ఈవీఎంలపై వేయడానికి చంద్రబాబు ప్రయత్నించినప్పుడు ఎగతాళి చేసినవాళ్లు కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. 'ఎన్నికల్లో మేమే గెలిచాం లేదా ఫలానా వాళ్లు గెలిచారు. గెలిచినవాళ్లే పరాజితులు' అని చెప్పుకోవడం వల్ల ఆత్మానందం లభిస్తే లభించవచ్చునుగానీ సామాన్య ప్రజలకు వ్యవస్థల పట్ల నమ్మకం పోతుందన్న వాస్తవాన్ని మేధావులుగా చలామణి అవుతున్న వాళ్లు ఆలోచించాలి కదా!

### అదే జరిగి ఉంటే...

జాతీయ స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందన్న ఆరోపణల విషయానికి వద్దాం! ఇందులో ఎంత నిజం ఉంది? ఎన్నికల కమిషనే ఈ అక్రమానికి పాల్పడుతోందా? లేక రాజకీయ పార్టీలు ఆ పని చేస్తున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పని చేయిస్తున్నారన్నది ప్రతిపక్షాల తాజా ఆరోపణ. ఓట్ల చోరీ ద్వారా భారతీయ జనతా పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్న ఆరోపణలే నిజమైతే 2024లో బీజేపీ సొంతంగా మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం ఏమిటి? ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పుకున్నట్టుగా సొంతంగా 400 సీట్లు గెలవడానికి ఎవరు అడ్డొస్తారు? ఇలాంటి సందేహాల నడుమ ప్రతిపక్షాల ఆరోపణల్లో పస లేదేమోనన్న సందేహం కలుగుతోంది. అయితే, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారులు, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారు. మన దేశంలో పలువురికి ఒకచోటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటోంది. హైదరాబాద్ విషయమే తీసుకుందాం! తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అత్యధికులకు తమ స్వస్థలాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ఓటు హక్కు ఉంటోంది. ఎస్ఐఆర్ వల్ల ఇలాంటి వారి ఓట్లు తొలగిపోతాయి. జరగాల్సింది ఇదే! అయితే రాజకీయ పార్టీల కుయుక్తుల వల్ల ఓట్ల తొలగింపు జరుగుతున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం వారి ఓట్ల తొలగింపుపై భారతీయ జనతా పార్టీ దృష్టి పెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఏమిటి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే దేశవ్యాప్తంగా ఓట్లు తొలగించలేరు కదా? లక్షలాది మంది బీఎల్ఓలు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నప్పుడు వారిలో అన్ని వర్గాల వారూ ఉంటారు. వాళ్లందరూ బీజేపీకి అనుకూలంగా పనిచేశారని చెప్పలేం కదా? బీఎల్ఓల పనితీరులో లోపాలు ఉంటే ఉండవచ్చునుగానీ మొత్తం ప్రక్రియ అపసవ్యం అని చెప్పలేని పరిస్థితి. శుక్రవారం నాడు కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అన్ని చోట్లా అధికార పార్టీయే గెలిచింది. తమిళనాడు విషయమే తీసుకుందాం! తాజా ఎన్నికల్లో అన్నాడీఎంకే తరఫున నెగ్గి ముఖ్యమంత్రి విజయ్ పార్టీలో చేరిన ఇద్దరు రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీనే గెలిచింది. ఆ రెండు నియోజకవర్గాలూ అన్నాడీఎంకేకు బలమైన సీట్లు. కానీ ఈ రెండు చోట్లా డీఎంకే ద్వితీయ స్థానానికే పరిమితమైంది. కేంద్రంలో బీజేపీ పెద్దలు, డీఎంకే అధినేతకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ప్రచారం ఉంది. అలాంటప్పుడు అక్కడ ఫలితాలు డీఎంకేకు అనుకూలంగా రావాలి కదా? కానీ అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వచ్చాయి కదా? ఈ నేపథ్యంలోనే ఓట్ చోరీపై ప్రతిపక్షాల ఆరోపణలు నమ్మాలో, ఎన్నికల కమిషన్ చెబుతున్నది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. సందేహాలు నివృత్తి చేయవలసినవారు మౌనంగా ఉండిపోవడంతో అనుమానాలు బలపడటం సహజం.ప్రతిపక్షాలతోపాటు కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ఆందోళనను పోలీసు బలగాలను ప్రయోగించి అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఎస్ఐఆర్ విషయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో మిగతా ఇద్దరు కమిషనర్లు తీవ్రంగా విభేదించినట్టు వచ్చిన వార్తలపైన అయినా స్పష్టత ఇవ్వాలి కదా? ఓట్ చోరీపై పిటిషన్లు దాఖలైనప్పుడు సుప్రీంకోర్టు అయినా సీరియస్‌గా తీసుకొని ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదేమో! మహిళలపై అత్యాచారాలకు పాల్పడే వారి వెన్నులో వణుకు పుట్టే పరిస్థితి రావాలని సుప్రీంకోర్టు ఇటీవల వ్యాఖ్యానించింది. నిజమే, మహిళల విషయంలోనే కాదు ఎటువంటి నేరం చేయాలనుకునే వారైనా భయపడే పరిస్థితి ఉండాలి. అయితే, అలాంటి పరిస్థితి ఉండాలంటే సంబంధిత వ్యవస్థలలో జవాబుదారీతనం ఉండాలి కదా? వ్యవస్థలన్నీ బాధ్యతతో, జవాబుదారీతనంతో పనిచేస్తే నేరస్థుల వెన్నులో వణుకు పుట్టదా? వ్యవస్థలలో జవాబుదారీతనం లోపించడం వల్లనే నేరస్థులు రొమ్ము విరుచుకొని తిరగగలుగుతున్నారు. ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న భావన ఏర్పడిన విషయం వాస్తవం కాదా? ఈ పరిస్థితికి న్యాయ వ్యవస్థ ప్రధాన బాధ్యత తీసుకోవాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతమే తీసుకుందాం. ఈ హత్య వెనుక కర్త కర్మ క్రియ ఎవరో అందరికీ తెలిసిందే. దర్యాప్తు

### ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్

# అధికారాలు ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సహా దేశంలో ఉన్న అన్ని కమిషన్లకు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు ఉండాలని.. అందుకోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరముందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేవలం అడ్వయిరీ బాడీగా ఉన్న కమిషన్ కు రాజకీయ నాయకులు లేదా రిటైర్డ్ జడ్జిలలో ఎవరు ఛైర్మన్ గా ఉన్న ప్రయోజనం ఉండదని అన్నారు. ముందు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు ఎన్ ఫోర్సెబుల్ అధికారాలు వచ్చేలా మనం పోరాటం చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న ఆ దిశగా ఎవరూ ఆలోచించకపోవడం విచారకరమన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ జరిగేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు ఇచ్చిన వందలాది తీర్పులను అసలు అమలు చేయడమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓ ఉద్యోగి ప్రమోషన్ కు సంబంధించి ఎస్సీ కమిషన్ ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారని ఆ కేసులో ఎస్సీ కమిషన్ తీర్పును అమలు చేయాలన్న రూల్ లేదని హైకోర్టు కొట్టివేసిందన్నారు. నేరెళ్ల సంఘటనకు సంబంధించి ఇప్పటికీ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఇవ్వలేదని.. ఒక వేళ ఇచ్చినా ఆ రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్న రూల్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు టూత్ లెస్ టైగర్లు అన్న విధంగా మారిపోయాయని విచారం వ్యక్తం చేశారు.

ఈసీ, సెబీ తరహా చర్యలు చేపట్టే అధికారం ఉండాలి

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగాలంటే ఆయా కమిషన్లు చెబితే కచ్చితంగా చర్యలు తీసుకునే విధానం ఉండాలని కవిత అన్నారు. ఎలక్షన్ కమిషన్, కంపీటీషన్ ఆఫ్ ఇండియా, సెబీ లాంటి సంస్థలకు డైరెక్ట్ గా చర్యలు తీసుకునే అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అందుకే అక్కడికొచ్చే సమస్యలు వెంటనే పరిష్కారమవుతున్నాయని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ కు ఉన్న అధికారాల కారణంగానే దేశంలో 13 కోట్ల మంది ఓట్లు తొలగించిందన్నారు. మన వద్ద మహిళ, చిల్డ్రన్, మానవ హక్కుల కమిషన్లు కూడా అడ్వయిజరీ బాడీలేనన్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో మానవ హక్కుల కమిషన్ కు అన్ని అధికారులుంటాయని చెప్పారు. మన దేశంలో మాత్రం సామాన్యలకు కాకుండా వ్యాపార వేత్తలకు మాత్రమే ప్రత్యేక కమిషన్లు, హక్కులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెబీ లాంటి వ్యాపారులకు ఉపయోగపడే సంస్థకు సర్వ అధికారాలు ఇచ్చారని చెప్పారు. ఆ సంస్థలో అంబానీ, అదానీ మనుషులు ఉండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ పారిశ్రామిక వేత్తలు ఎవరైనా వస్తే ఎదగనివ్వటం లేదన్నారు.

అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

తెలంగాణలో ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒక్కటిగా ఉందని..కానీ ఎస్సీలకు, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండాల్సిన అవసరముందని కవిత చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటి వరకు అందుకోసం పోరాటం చేస్తామని చెప్పారు. కేంద్రంలో, ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరుగా కమిషన్లు ఉండేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను వేర్వేరుగా కాకుండా కలిపి ఉంచారన్నారు. ఎస్టీల సమస్యలు వేరైతే, ఎస్సీల సమస్యలు వేరని ఆమె చెప్పారు. వేల ఏళ్లుగా అగ్రకులాల కారణంగా ఎస్సీ లు వివక్ష, దోపిడీ, అత్యాచారాలు, అవమానాలు ఎదుర్కొని ఎంతో అన్యాయానికి గురయ్యారన్నారు. ఎస్టీలు ఎప్పుడు స్వాతంత్రంగా ఉండేవాళ్లని వాళ్ల పోరాటం వేరని చెప్పారు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తులు కమిషన్ ఛైర్మన్ గా ఉంటేనే ఆయా వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లోనూ కొంతమంది చెడ్డవాళ్లు ఉంటారని.. అంతమాత్రాన మొత్తం వ్యవస్థను తప్పుబట్టటం సరికాదని అన్నారు. ప్రజల అర్ధత తెలిసిన వారిని కమిషన్ ఛైర్మన్ గా నియమిస్తే బాగుంటుందన్నారు. దాని కన్నా ముందు ఎన్ ఫోర్సెబుల్ అధికారాల కోసం పోరాటం ముఖ్యమని సూచించారు.

## డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పనాజీ: గోవాలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భాజపాతో ఇక్కడి ప్రజలు విసిగిపోయారని చెప్పారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అంటున్నారని వ్యాఖ్యానించారు. గోవా పర్యటనకు వెళ్లిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన 'గోయ్ రాఖోన్న' యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిల్లీలో నిరసనల వల్ల రాహుల్ గాంధీ రాలేకపోయారని, ఆయన ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానని చెప్పారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పేరుతో ప్రధాని మోదీ.. పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. "గోవా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారు. ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్ పెడ్లర్ల అడ్డాగా మార్చారు. రెండుసార్లు గోవా ప్రజలు మోసపోయారు. మూడోసారి భాజపాను నమ్మి గోవా ప్రజలు మోసపోవద్దు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగొద్దనే గొడ్డలిపార్టీ కుట్ర: నిమ్మల



పాలకొల్లు: తెదేపాతోనే బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ స్వాతంత్ర్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇస్తే.. కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్ సౌకర్యాన్ని నిమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజారెడ్డి నుంచి జగన్ వరకు ఆ కుటుంబం బీసీలను అణగదొక్కుతోందని ఆరోపించారు.

## బస్సులో ప్రయాణిస్తూ.. గుండెపోటుతో యువకుడి మృతి

చౌటుప్పల్: ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తుండగా గుండెపోటు రావడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా నాదెండ్ల గ్రామానికి చెందిన గంగవరపు చైతన్య (33) ఐదేళ్ల క్రితం యూకే వెళ్లి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి అద్దె గదిలో ఉంటూ రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్నత చదువులు కొనసాగిస్తున్నాడు. ఈ నెల 10న ఉదయం తన అన్న గంగవరపు అవినాశ్‌కు ఫోన్ చేసి, ఛాతినొప్పితో బాధపడుతున్నానని, ఇంటికి వస్తానని తెలిపాడు.

## అమెరికా సీనియర్ కమాండర్ ఎదుటే..

మొదటిపేజీ తరువాయి

రష్యా (=బంంఖు) తమ ఐదోతరం అత్యాధునిక స్టెల్త్ యుద్ధ విమానం సుఖోయ్ ఎస్‌యూ-57 (ాబ-57)ను భారత్‌కు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అయితే ఆ విమానాన్ని కొనుగోలు చేయాలా వద్దా అనే విషయంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కాగా, జోధ్‌పూర్‌లో 'తరంగ్ శక్తి-2026' పేరుతో నిర్వహించిన యుద్ధ విమానాల విన్యాసాలలో భారత వైమానిక దళంతో పాటు మరో ఏడు దేశాలకు చెందిన వైమానిక దళాలు పాల్గొన్నాయి.

## మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం.

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఆయన నానమ్మ మరణవార్తను తెలియజేయలేదన్న ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. ఆ విషాద వార్తను అత్యంత సున్నితంగా ఆయనకు తెలియజేశామని, అంత్యక్రియలకు సొంత ఊరు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లలో సాయం చేస్తామని కూడా చెప్పామన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియోను విడుదల చేశారు.

తన కుమారుడికి నానమ్మ మరణవార్తను చెప్పలేదని దీప్కే తల్లి ఆరోపించారు. సీజేపీ కూడా ఇదే తరహా ఆరోపణలు చేయడంతో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేహా యాదవ్ విలేకరుల సమావేశంలో ఈ వీడియోను మీడియాకు ప్రదర్శించారు. సమాచారం అందిన వెంటనే దీప్కేకు నానమ్మ మరణవార్త గురించి, అంత్యక్రియలు జరిగే సమయం గురించి తెలియజేశామని నేహా యాదవ్ చెప్పారు. మానవతా దృక్పథంతో సొంతూరు వెళ్లేందుకు అవసరమైన సాయమూ అందిస్తామన్నారు. కానీ ఆ సహాయాన్ని తీసుకునేందుకు ఆయన నిరాకరించారని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించామన్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళుతుండగా.. విమానంలో ఉండగానే దీప్కేను అదుపులోకి తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచాక విడుదల చేశారు.

## వైల్డ్‌లైఫ్ పార్క్ ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి.. పులి దాడిలో మృతి..!

మొదటిపేజీ తరువాయి

పులి ఎన్‌క్లోజర్ లోకి దూకిన వ్యక్తి ఆ క్రూరమృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్ లో చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఓ వ్యక్తి సిబ్బంది కళ్లుగప్పి పులి ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాడు. దీంతో పులి ఒక్కసారిగా అతడిపై దూకి తీవ్రంగా గాయపర్చింది. అతడిని కాపాడడానికి సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పులి దాడిలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఘటన నేపథ్యంలో ఆదివారం వైల్డ్‌లైఫ్ పార్క్‌ను మూసివేశారు.

ఈ ఘటనలో పులిపై కాల్పులు జరిపినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని.. అది ఎన్‌క్లోజర్‌లోనే ఉందని వైల్డ్‌లైఫ్ పార్క్ యాజమాన్యం వెల్లడించింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించిన వ్యక్తిపై పులి దాడి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## దిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

దేశరాజధానిలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. కన్నాట్ ప్లేస్‌లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు నిరసన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలపై భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవనున్నట్లు తెలిపారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు, ఓట్ల తొలగింపుపై జోక్యం చేసుకోవాలని సీజేఐకి విజ్ఞప్తి చేయనున్నట్లు ఖర్గే (ఖష్ణుతీస్త్రవ) పేర్కొన్నారు. శనివారం దిల్లీలో అప్రకటిత అత్యవసర పరిస్థితి ఏర్పడిందని.. నేడు కూడా అది కొనసాగుతోందని విమర్శలు గుప్పించారు. 'శనివారం ప్రధాని, హోంమంత్రి కలిసి దిల్లీలో గందరగోళం సృష్టించారు. 32వేల మంది పోలీసులు, 7,500 మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. యువత ఆందోళన పట్ల ప్రభుత్వం భయపడుతోందనడానికి ఈ చర్యలే నిదర్శనం. దిల్లీలో వారు విధించిన ఆంక్షలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది' అని ఖర్గే పేర్కొన్నారు.

## విజయవాడ సరస్ మేళా.. దేశానికి ఆదర్శం కావాలి:

మొదటిపేజీ తరువాయి

మరోవైపు 'అడవి తల్లి బాట'ను ముందుకు తీసుకెళ్తున్న పవన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఆదివాసీలకు రోడ్డు సౌకర్యం కల్పించి, డోలీ మోతలకు విముక్తి కల్పిస్తున్నట్లు చెప్పారు. 'అడవితల్లి బాట' తొలి దశను విజయవంతంగా పూర్తి చేశారని, 1,976 కి.మీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కేవలం రోడ్లు వేయడమే కాకుండా.. ఆదివాసీల కష్టాలకు విముక్తి కల్పిస్తున్నారని కితాబిచ్చారు. ఈ మహత్తర యజ్ఞం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

## అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది: చిరంజీవి

మొదటిపేజీ తరువాయి

కపిలేశ్వరపురం: ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో అనేక రంగాల్లో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో పర్యటించిన ఆయన.. జీఎస్ఎల్ ఆస్పత్రి, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపైనా తన అభిప్రాయాలను వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే హానిని గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చాలా కాలం తర్వాత కోనసీమ ప్రాంతానికి చిరంజీవి రావడంతో అభిమానుల్లో సందడి నెలకొంది.

# నెల్లూరుని దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ

- 237 కోట్లతో నగర నయా లుక్.. శరవేగంగా అభివృద్ధి పనులు
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి నారాయణ ధ్వజం
- 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి

**నెల్లూరు, అక్టోబర్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**





నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారాయణ.. పాఠశాలల ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, తాగునీటి ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేశారు. 2027 జూన్ నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి, నెల్లూరును దోమలు లేని నగరంగా మారుస్తామని స్పష్టం చేశారు. 15వ డివిజన్ పరిధిలోని సర్వేపల్లి కాలువ కట్టపై 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం 51వ డివిజన్ సుబేదారుపేటలో ఆధునిక హంగులతో నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. బాజీ తోటలోని ప్రైమరీ స్కూల్‌ను స్వయంగా పరిశీలించిన మంత్రి, విద్యార్థుల సౌకర్యార్థం అదనపు భవనాలను తక్షణమే నిర్మించాలని అధికారులనాస్త్ర. మంత్రి పర్యటన సందర్భంగా స్థానికులు, కూటమి నాయకులు ఆయనకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూగత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. 'నాడు-నేడు' పేరుతో అరకొర పనులు చేసి వదిలేశారని మండిపడ్డారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తొలివిడతలో 23 స్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలుపుతామన్నారు. పాఠశాలల ఆధునీకరణకు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగరంలో రోడ్ల మరమ్మతులు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్న మంత్రి, హ్యామ్ ప్రాజెక్ట్ కింద నెల్లూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి 237 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో రోడ్లు, పార్కులు, సెంట్రల్ డివైడర్లు, ఐలాండ్ల అభివృద్ధి పనులతో పాటు బ్యూటిఫికేషన్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యూజీడీ, తాగునీటి సరఫరా, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. 2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తిగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నెల్లూరును దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిఈఓ బాలాజీ రావు,ఈఓ తిరుపాల్,ఎస్ఈ జానీ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు,రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు,డివిజన్ టీడీపీ నాయకులు పెంచల్ చౌదరి,అంచూరి శ్రీనివాసులు నాయుడు,కమతం ప్రశాంత్ కుమార్,క్లస్టర్ జోసెఫ్,స్థానిక జనసేన నేత సనత్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము లిమిటెడ్.,

## చైర్మన్ దళిత నేతలతో ఆత్మీయ సమావేశం

**నెల్లూరు, అక్టోబర్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఆదివారం మధ్యాహ్నం 2:00 గం×× లకు డా. ఉండవల్లి శ్రీదేవి , చైర్ పర్సన్, మాదిగ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ షెడ్యుల్డ్ కులముల సేవా సహకార సంఘము, అమరావతి వారు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు జిల్లా దళిత నేతల తో ఆత్మీయ సమావేశము మరియు కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించెదరు మరియు ఇతర కార్యకమాలకు విచ్చేయుచున్నారు కావున పై సమావేశమునకు తప్పక హాజరు కావలసినధిగా కోరడమైనది.

# శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయ పునః నిర్మాణానికి రూ 11 లక్షల విరాళం

- త్వరలోనే దాతల సహకారంతో శ్రీదుర్గాలక్ష్మి అమ్మవారి గుడి పునర్నిర్మాణం
- ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**





భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులోని శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి గుడి పునః నిర్మాణానికి భక్తిభావంతో దాతలు ముందుకు రావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఓఎన్ జిసి ఉద్యోగి బాదం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ఆలయ పునః నిర్మాణం నిమిత్తం రూ 10 లక్షల విరాళాన్ని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెన్మెత్స రమేష్ రాజు, కార్యదర్శి భీమాల శ్రీరామూర్తిలకు అందించారు. అదే విధంగా పట్టణానికి చెందిన వడ్డీ సుబ్బారావు వారి కుమారుడు శ్రీకాంత్ రూ 1,00,116 లను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని, సుమారు రూ 4 కోట్లతో శ్రీదుర్గాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. భక్తులు దాతల సహకారంతో ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, పళ్ళ ఏసుబాబు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, కలిదిండి వినోద్ వర్మ, యలమంచిలి శ్రీనివాస్, కారుమూరి సత్యనారాయణ మూర్తి, నాని, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలపతో కూడిన వాహనం స్వాధీనం

కొయ్యలగూడెం మండలం గవరవరం సమీపంలో పట్టుబడిన అక్రమ కలప వాహనం.





**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 11,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని అక్రమ కలప తో వెళుతున్న బొలెరో వాహనాన్ని అటవీ శాఖ అధికారులు దినేష్ , వెంకన్న బాబు, కృష్ణ , స్వాధీనం చేసుకున్నారు, గవరవరం సమీపంలో ఏడు టేకు జాతి దిమ్మలతో కొయ్యలగూడెం వైపు వస్తుండగా వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. కలపతో సహా వాహనాన్ని కన్నాపురం రేంజ్ కార్యాలయానికి తరలించారు. కాగా అక్రమ కలప విలువ లెక్కించాల్సి ఉందని అయితే చాగల్లు సమీపంలో సంచరిస్తున్న పెద్దపులిని బంధించే పనిలో ఉన్నామని వివరాలు సోమవారం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# :కొండలమ్మ శరన్నవరాత్రి మహోత్సవాలకు కలశ స్థాపన చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము....
- అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి....
- గుడివాడ, రాష్ట్ర అభివృద్ధిలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలి....
- ప్రజలందరూ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధల నడుమ సంతోషంగా జరుపుకోవాలి...
- సీజీఎఫ్ నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**



కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించిన ఈ వేడుకలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్ణీత ముహూర్తానికి కలశ స్థాపన చేశారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అమ్మవారి శేష వస్త్రాలు, అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధార్మిక సమావేశాలు నిర్వహించేందుకు ఈ మండపం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆలయం ఎంతో ప్రాశస్త్యం కలిగిన పుణ్యక్షేత్రమని, ఇక్కడ నిర్వహించే ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంతోపాటు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపుతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తులంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మండల టిడిపి పోలవరపు వెంకటరావు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహనరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, పెన్నేరు రమేష్, పెద్దిపోయిన రాజు, బొప్పన శివప్రసాద్,సుబ్బారెడ్డి, తోట మల్లి, వల్లభనేని సుబ్బారావు,అట్లూరి స్వరూప్,గోవాడ శివ,కంచర్ల ప్రకాష్,జోజి,అబ్దుల్ సత్తార్, కళ్యాణపు నవాబు, ఈడే కృష్ణ, తూము పద్మజ, ఏడుకొండలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు...జనసేన నాయకులు:- తోట చిన్నారి, అడపా బాబి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**



గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటిమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొలిరోజు....శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమీచ్చారులిఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో.... అమ్మవారి భక్తులకు దర్శనమీస్తారని ఆలయ ధర్మకర్తల కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

# శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**

శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం (చిన్న శివాలయం)లో... శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు....ఉత్సవాల రెండో రోజు సోమవారం శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నేరుసు సుభాష్ చంద్రబోస్, ఈవో కందుల గోపాలరావు తెలిపారు

# దేవి నవరాత్రులు వేడుకల్లో పాల్గొన్న కొవ్వలి నాయుడు

**నరసాపురం అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**





దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని నరసాపురం పట్టణం 1వ వార్డు లాక్‌పేట్‌లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జగన్మాత అనుగ్రహంతో నరసాపురం ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణానికి చేరుకున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడు కి ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫాలోవర్స్, వార్డు నాయకులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం

- ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, కువైట్ వారి బృందం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11**




భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్( ఎన్.ఆర్.ఐ) కువైట్ వారి బృందం అద్భుతమైన ప్రత్యేకమైన మహా అన్నసంతర్పణం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చారు 11/10/2026 న విజయదశమి ప్రారంభం సందర్భంగా మూడు పూటలా అన్నసంతర్పణం ఆదివారం స్పెషల్ అన్నదాన కార్యక్రమం జరిపించారు ఆశ్రమం బృందం ప్రత్యేకంగా తెలిపారు గత ఐదు సంవత్సరముల నుండి ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఒక భాగమై నిత్య అన్నదాత గా మొదట గా పేరు లికింపబడిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం విజయదశమి ప్రారంభం సందర్భంగా అద్భుతమైన మహోన్నతమైన ప్రత్యేక అన్న సంతర్పణం మూడు పూటలా జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికా రంగానికి తెలిపారు దారిన వెళ్లే బాటసారిలు దారిన వెళ్లే చిరు వ్యాపారులు చుటుపక్క ప్రాంతాల వారు ఆకలి తీర్చుకోవాలి అనుకున్న ప్రతి ఒక్కరు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం అన్న సంతర్పణము లో పాల్గొని అందరూ ఆకలి తీర్చుకునే గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా కల్పించారు ఆకలి తీర్చుకున్న వారు తెలిపారు.

# మొగల్తూరులో ప్రారంభమైన దేవీ నవరాత్రులు

- తొమ్మిది రకాల బహుమతులతో ప్రత్యేక ఆకర్షణ
- టోకెన్ ప్రారంభ ధర రూ.100

**మొగల్తూరు అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**




మొగల్తూరు మండలంలో దేవీ నవరాత్రుల సందడి ప్రారంభమైంది. నవరాత్రుల సందర్భంగా భక్తులను ఆకట్టుకునేలా నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దేవీ నవరాత్రులలో భాగంగా 9 రకాల బహుమతులను అందుబాటులోకి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రతి ఎట లాగానే మొదటి బహుమతిగా యూనికార్న్ బండి, రెండో బహుమతిగా గోద్రెజ్ ఫ్రిడ్జ్, మూడవ బహుమతిగా వాషింగ్ మిషన్, నాలుగో బహుమతిగా 32 ఇంచుల టీవీ, ఐదవ బహుమతిగా సైకిల్, ఆరవ బహుమతిగా హోమ్ థియేటర్, ఏడవ బహుమతిగా స్టాండ్ ఫ్యాన్, ఎనిమిదవ బహుమతిగా గ్రైండర్, తొమ్మిదవ బహుమతిగా మిక్సీ ప్రకటించారు. టోకెన్ ప్రారంభ ధర రూ.100గా నిర్ణయించారు. ఈ టోకెన్లు ఆలయ కమిటీ సభ్యుల దగ్గర అందుబాటులో ఉంటాయని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. నవరాత్రులు తొమ్మిది రోజులు టోకెన్ పంపిణీ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కమిటీ సభ్యుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.

# నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం

- ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిక్కాల వాసు

**నరసాపురం అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నరసాపురం నియోజకవర్గం నుంచి నిర్వాహక్ దళ్ సభ్యునిగా చిక్కాల వాసుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన చిక్కాల వాసు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు, బాధ్యతలు అప్పగించినా అంతఃకరణ శుద్ధితో, అంకితభావంతో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని చిక్కాల వాసు తెలిపారు.

# పల్నాడు జిల్లా జడ్పీ ఛైర్మన్ గా శివారెడ్డి కి అవకాశం కల్పించాలి : రొండి ఆంజినేయులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 11;**



మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి కుమారుడు, సౌమ్యుడు, అందరి కష్ట సుఖాలను సంయమనంతో పరిష్కరించే వాడు కుర్రి శివారెడ్డి కి అధిష్టానం పల్నాడు జిల్లా జడ్పీ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) కోరారు.

# జనసేన కోఆర్డినేషన్ సభ్యుడిగా గుడిసె శివకృష్ణ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 11 నల్లజర్ల**



గోపాలపురం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ నిర్వాహక దళ్ సభ్యుడిగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుడిసె శివకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు తన వంతు కృషి చేస్తానని శివకృష్ణ తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు, నియోజకవర్గ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్ర మహోత్సవములు

**దొనకొండ అక్టోబర్ 11 జన సముద్రం :**



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో దసరా మహోత్సవంలో భాగంగా ఆనంద ఆశ్రమంలో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ ఈశ్వరి మహాదేవి దర్శనమిచ్చారు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చన సామూహిక కుంకుమ పూజ నిర్వహించి పంచభక్ష పరమాణాలు నైవేద్యంగా సమర్పించి మహిళలచే సామూహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ తీర్థ ప్రసాదములు అంద చేశారు ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు సముద్రాల ఓబులు రేణుక దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు రెండవ రోజు వేద గాయత్రీ దేవిగా శ్రీ ఈశ్వరీమహాదేవి దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు

# ద్వారకాతిరుమలలో రూ.42 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 11/ద్వారకాతిరుమల**



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారకాతిరుమల గ్రామ పంచాయతీలో మంజూరైన రూ.42 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎన్డీఏ కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల యువ నాయకుడు మొగతడకల ఓంప్రకాష్, మండల జనసేన అధ్యక్షుడు దాకారపు నరసింహమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పాకనాటి శేషుబాబు, గ్రామ ఉపాధ్యక్షుడు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ జనసేన అధ్యక్షుడు కోట అంజిబాబు, గోరంట్ల చంద్రం, వీర మహిళ మానుబోలు అరుణ, బొండాడ సత్తిబాబు, కొయ్య శివకుమార్, కోపల్లి గోపి, బొండాడ స్వామి, కొల్లి సుభాష్ స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి : ఆలేటి వాసు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 11;**



ఎమ్మెల్యే కొడుకు మళ్లీ ఎమ్మెల్యే అవుతాడు, ఎంపీ కొడుకు మళ్లీ ఎంపీ అవుతాడు, చివరికి సర్పంచ్ కొడుకు కూడా మళ్లీ సర్పంచ్ అవుతాడు. కానీ ఓటు వేసే ఓటరు కొడుకు మాత్రం మళ్ళీ ఓటరు గానే మిగిలిపోతున్నాడు. ఇదెక్కడి న్యాయం.. ఈ సంస్కృతి మారాలని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 6వ వార్డు ఇంఛార్జ్ ఆలేటి వాసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ జర ఆలోచించండి అని కోరారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

# వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**





భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

## విజన్ ప్రభ వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు

### చెట్ల కొమ్మల తొలగింపు.. విద్యుత్ తీగలకు రక్షణ



చింతలపాలెం: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై చెట్ల కొమ్మల మధ్య నుంచి 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్న విషయంపై శనివారం విజన్ ప్రభ దినపత్రికలో ప్రచురితమైన 'విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం' శీర్షికతో కూడిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు.

వార్త ప్రచురితమైన వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టారు. ప్రమాదాలకు అవకాశం లేకుండా విద్యుత్ తీగలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టారు. ఈ పనుల్లో చింతలపాలెం లైన్మెన్లు శ్రీను నాయక్, జిలానీ పాల్గొని చెట్ల కొమ్మలను తొలగించారు. ప్రజల భద్రత దృష్ట్యా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్ర కీలకమని, వార్త ప్రచురణతో అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంఅభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

## బోధన్‌లో చెస్ టోర్నమెంట్ - విజేతగా హారిణి



బోధన్ :పట్టణంలో సాయి సామల చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. 40 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలు ఆరు రౌండ్ల పాటు ఉత్కంఠభరితంగా సాగాయి. నిజామాబాద్‌కు చెందిన బి. హారిణి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కోచ్ సాయిబాబా సామల మాట్లాడుతూ, చెస్ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, సహనం పెరుగుతాయని, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను తీర్చిదిద్దడమే అకాడమీ లక్ష్యమని అన్నారు.

## కొడిచెర్ల గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

పోతంగల్ : ఉమ్మడి మండల కేంద్రంలోని కొడిచర్ల గ్రామంలో ఎంపీ యుపిఎస్





పాఠశాల నందు పాఠశాల యజమాన్యం తో గ్రామ సర్పంచ్ కవిత ఇర్వంత్ ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ పండుగ నిర్వహించారు బతుకమ్మ పండుగలు ఆటపాటలతో మొదలుకొని నిమజ్జం జరిగే వరకు ఆనందంగా ఆటపాటలు కళాకారులతో ఆటపాట సంబరాలతో పాఠశాలలో ఆనందంగా సంబరాలు జరిగాయి అదేవిధంగా ఈ బతుకమ్మ పండుగ బహుమతులు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి రాజు సార్ భలే రావు సార్ అంగన్వాడీ టీచర్ సాయమ్మ అబ్బాయి సార్ ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ పోశవ్వ గ్రామ సర్పంచ్ యం కవిత ఇరువంత్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం....

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.11.**



అమ్మవారి దీక్షలు స్వీకరించిన భక్తులు

గుడివాడ పట్టణంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. పట్టణంలో ప్రసిద్ధిగాంచిన లీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో ఉత్సవాల మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వేద పండితులకు శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల రెండో రోజు శ్రీ



అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ ఈవో గంగు శిరీష, చైర్మన్ బి హరిబాబు తెలిపారు. నవరాత్రులు ప్రారంభం సందర్భంగా ఆలయ మండపంలో వేద పండితులు పునీత్ శర్మ అమ్మవారి దీక్ష మాలలు వెయ్యగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దీక్షలు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా ఎలమంచిలి బాలాజీ

### హర్షం వ్యక్తం చేసిన ఉప్పు లక్ష్మీ నారాయణ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 11;**





బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా ఎలమంచిలి బాలాజీ నియమించబడ్డారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ వాస్తవ్యులు, అడ్వకేట్, టీడీపీ లీగల్ సెల్, పల్నాడు జిల్లా జాయింట్ సెక్రటరీ ఉప్పు లక్ష్మీ నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల చరిత్రలో 12వ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎలమంచిలి బాలాజీ నియామకం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ ఘనత వడ్డెర సోదరులకు ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు.

చిన్నపాటి వర్షానికే జలమయం అవుతున్న
నడివీధి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం
మొగల్తూరు అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిది

చిన్నపాటి వర్షం కురిసినా మొగల్తూరు ప్రధాన రహదారిపై నడివీధి ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం జలమయంగా మారుతోంది. వర్షపు నీరు నిలిచిపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు, ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణ వర్షానికే ఈ పరిస్థితి నెలకొంటుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల చర్యలు ఎప్పుడో?





వర్షపు నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. నీటి నిల్వకు గల కారణాలను గుర్తించి, అవసరమైన డ్రైనేజీ ఆక్రమణలను వెలికి తీయాలని తద్వారా సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని భక్తులు ప్రయాణికుల అభిప్రాయవడుతున్నారు. సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యకు అధికారులు ఎప్పుడు పరిష్కారం చూపుతారో వేచి చూడాల్సిందే.

## ద్వారకాతిరుమలలో వైభవంగా వాసవి శరన్నవరాత్రులు ప్రారంభం

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 11/ ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారిని శ్రీ వాసవి మాత అలంకారంలో అత్యంత రమణీయంగా అలంకరించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. తొలిరోజు దర్శనం కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

19న చండీ హోమం, రథోత్సవం:
ఈ నెల 19న సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బొండాడ రామ్మోహన్ రావు తెలిపారు. ఉదయం చండీ హోమం, మధ్యాహ్నం మహా అన్న సమారాధన, సాయంత్రం మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ అమ్మవారి రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నాయుడుపేటలో యువకుడి అనుమానాస్పద మృతి కలకలం!

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక యువకుడి మృతదేహం లభ్యం!
- మృతుడు ఓజిలి మండలం కారూరు గ్రామానికి చెందిన రుద్రపాక బాల గోవిందు (28)
- బండరాయితో కొట్టి హత్య చేశారంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ.
- ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉందంటూ అనుమానాలు.
- గతంలోనే ఓజిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు వెల్లడి.
- అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలని కుటుంబ సభ్యుల డిమాండ్.



**నెల్లూరు,అక్టోబర్ 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో యువకుడి అనుమానాస్పద మృతి స్థానికంగా కలకలం రేపింది. మృతుడిని కారూరు గ్రామానికి చెందిన రుద్రపాక బాల గోవిందు (28)గా గుర్తించారు. బండరాయితో కొట్టి హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ముగ్గురు వ్యక్తులపై అనుమానాలు వ్యక్తర్ఎబ చేస్తున్నారు. గతంలో ఓజిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందినట్లు సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇది హత్యా? అనుమానాస్పద మృతా? పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కీలక నిర్ణయం

**... కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచారం చేయాలని కోటంరెడ్డి కుటుంబం కీలక నిర్ణయం**

**.. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఆత్మీయ సదస్సులు, వివిధ ప్రాంతాల్లో ప్రచారాలు**

**... రంగంలోకి కోటంరెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, సాయి వైష్ణవి**

**.. మొత్తం 36 డివిజన్లలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటనలు**



నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని మొత్తం 36 డివిజన్లలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తన కుటుంబ సభ్యులతో విస్తృతంగా ప్రచారం చేసి వారి విజయానికి కృషి చేయనున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, సాయి వైష్ణవి తో పాటు కోటంరెడ్డి సోదరులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మొత్తం 36 డివిజన్లలో సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. సందర్భంగా అన్ని డివిజన్లో ఆత్మీయ సదస్సులతో పాటు కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు.

నామినేషన్ ప్రక్రియ దగ్గర నుంచి గెలుపు వరకు కోటంరెడ్డి సభ్యులు దగ్గరుండి నేతలు కార్యకర్తలను సమన్వయం చేయనున్నారు. కోటంరెడ్డి కుటుంబ సభ్యులు కూటమి అభ్యర్థులకు తరఫున ప్రచారానికి దిగితే అది కూటమి అభ్యర్థుల మెజార్టీలను మరింత పెంచనుంది. ఈ నిర్ణయం పట్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో అలసత్వం!

### మూడు నెలలుగా ముందుకు కదలని పనులు లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

**మొగల్తూరు అక్టోబర్ 11 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**




మొగల్తూరు మండలం కుక్కలవారి తోటలో విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు నేపథ్యంలో సమస్య పరిష్కారం కోరుతూ గ్రామస్తులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించి సుమారు నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికి సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు అర్జీ సమర్పించి సుమారు నాలుగు నెలలు దాటినా పనుల్లో పురోగతి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.



# మోహిని రాకకు వేళాయే!



'నయీ నవేలీ ప్రపంచంలోకి అడుగుపెట్టే సమయం ఆసన్నమైంది' అంటున్నారు బాలీవుడ్ కథానాయిక యామీ గౌతమ్. ఆమె ప్రధాన పాత్రధారిగా రూపొందిన సినిమా 'నయీ నవేలీ'. అద్దినాథ్ కొఠారే కీలకపాత్ర పోషించారు. బాలాజీ మోహన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 16న ఈ చిత్రం దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం యామి పోషించిన మోహిని పాత్ర ప్రపంచాన్ని పరిచయం చేస్తూ 'ది వరల్డ్ ఆఫ్ నయీ నవేలీ' పేరుతో ఓ గీతాన్ని సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది.'మోహిని నుంచి ఓ చిన్న రిక్వెస్ట్.. థింక్ బిగ్' అంటూ ఆరంభమైన ఈ పాటలో సామాన్య గృహిణి అయిన యామి.. దైవ శక్తుల్ని కూడగట్టుకుని ఉగ్ర అవతారమెత్తి చెడుపై పోరాటం చేసే సన్నివేశాలతో ఆకట్టుకున్నారు. ఈ సినిమాకి జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూర్చారు. సుగంధ్ శేఖర్, ఫాతిమా, అభిజిత్, ఐశ్వర్య తదితరులు నేపథ్య గాత్రం అందించారు.

# గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్!

ఇటీవలే 'ది ప్యారడైజ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు నాని. అందులో ఆయన రెండు జడలతో ఊర మాస్ లుక్‌లో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడాయన 'బ్లడీ రోమియో' కోసం పూర్తిగా స్టైలిష్ లుక్‌లోకి మారిపోయారు. 'ఓజీ' విజయం తర్వాత సుజీత్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా వచ్చే వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా నానిపై ఫొటో షూట్‌ని పూర్తి చేశారు. దీనికి సంబంధించి ఓ ప్రత్యేక వీడియోను నెట్టింట పంచుకున్నారు. "గ్యాంగ్‌స్టర్ మోడ్ యాక్టివేటెడ్.. ఇంక రచ్చ రచ్చే" అంటూ దానికి ఓ ఆసక్తికర వ్యాఖ్యని జోడించారు. ఈ వీడియోలో నాని లుక్.. తన హెయిర్ స్టైల్ చూస్తుంటే మునుపెన్నడూ చూడని ఓ సరికొత్త స్టైలిష్ అవతారంలో సుజీత్ తనని చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఇదొక వినూత్నమైన గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ముస్తాబు కానుంది. నాని ఇందులో చెఫ్‌గా.. గ్యాంగ్‌స్టర్‌గా రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించనున్నారు. ఈ సినిమా సింహభాగం చిత్రీకరణ విదేశాల్లో జరగనుంది. ఇందులో ప్రీతి ముకుందన్ కథానాయికగా కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ప్రేక్షకులు ట్రోల్ చేసేలోపే.. మనల్ని మనం జడ్జ్ చేసుకోవాలి: కిరణ్ అబ్బవరం



భిన్నమైన కథలతో టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేస్తున్నారు నటుడు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఆయన వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వినోదాత్మక చిత్రాలు, యాక్షన్ ఫాంటసీ, హారర్ థ్రిల్లర్లతో పాటు తొలిసారి ఓటీటీలోకి కూడా అడుగుపెడుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, రాబోయే ప్రాజెక్టుల విశేషాలను కిరణ్ పంచుకున్నారు."ఐదేళ్ల క్రితం 'ఎస్ఆర్ కళ్యాణమండపం' చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశా. ఆ సినిమా నా కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆ తర్వాత నటనలో బిజీ అయిపోవడంతో రాయడానికి సమయం దొరకలేదు. ఇప్పుడు 'రియాలిటీ' కోసం నటనతో పాటు దర్శకత్వం, రచన బాధ్యతలను తీసుకున్నా. సమాజంలో నేటి మధ్యతరగతి యువత ఎదుర్కొంటున్న పెళ్లి ఒత్తిళ్ల నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. బడ్జెట్‌లోనే పెళ్లి చేసుకోవాలనుకునే ఓ కుర్రాడి జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయన్నది వినోదాత్మకంగా చూపించనున్నాం. ప్రేక్షకులు ఎప్పుడూ ఆహ్లాదకరమైన ప్రేమకథలను కోరుకుంటారు. కమర్షియల్ హంగులతో సంబంధం లేకుండా మనసుకు హత్తుకునే కథలకే ఓటేస్తారు. 2023లో వచ్చిన నా 'మీటర్' చిత్రాన్ని ప్రేక్షకులు తిరస్కరించారు. ఎంత రొటీన్ జానర్ అయినా సరే.. కొత్తదనం లేకపోతే జనం చూడరని ఆ సినిమా నాకు నేర్పింది. సినిమా విడుదలయ్యే ముందే మన కథలోని లోపాలు మనకు తెలిసిపోతాయి. ప్రేక్షకులు ట్రోల్ చేసేలోపే.. మనల్ని మనం జడ్జ్ చేసుకోవాలి" అని ఆయన తెలిపారు.తన రాబోయే చిత్రాల గురించి మాట్లాడుతూ.. " 'కాంతార: చాప్టర్-1'కి పనిచేసిన శ్రీకాంత్ పుప్పాల దర్శకత్వంలో 'ఇంద్రపుత్ర' చేస్తున్నా. ఇది పీరియాడిక్ సినిమా కాదు.. నేటి తరం కథ. తొలి 15-20 నిమిషాలు మాత్రమే మైథాలజీ అంశాలు ఉంటాయి. కత్తులు తిప్పుతూ భారీ కాస్ట్యూమ్స్‌తో కనిపించను. అలాగే, నేను నిర్మాతగా వ్యవహరిస్తున్న హారర్ థ్రిల్లర్ 'హతః' తప్పకుండా ఆకట్టుకుంటుంది. కథలోకి వెళ్లడానికి 10-15 నిమిషాలు పట్టినా.. ఆ తర్వాత ప్రేక్షకులను సీటు అంచున కూర్చోబెడుతుంది" అని కిరణ్ పేర్కొన్నారు.'డియర్ కామ్రేడ్' దర్శకుడు భరత్ కమ్మతో కలిసి 'గువ్వల చెరువు ఘాట్' అనే సిరీస్ ద్వారా తాను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెడుతున్నట్లు ఆయన వెల్లడించారు. "సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఓటీటీపై ముందు ఆలోచన లేదు. కానీ భరత్ కమ్మ కథ వినగానే ఆశ్చర్యపోయా. 1980ల నాటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో 8 ఎపిసోడ్‌లుగా ఈ సిరీస్ రూపొందుతోంది. ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో కనిపించనున్నాను" అని కిరణ్ అబ్బవరం వివరించారు.ఇక, కిరణ్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'రియాలిటీ'. ఇటీవల ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో మధ్యతరగతి వ్యక్తిగా కిరణ్ కనిపించారు. డిసెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానుంది.



# 'వేట్టువం'లో శ్రుతి

"హల్లల్లల్లో.. హల్లో.." అంటూ ఇటీవలే 'పెద్ది' సినిమాలో రామ్‌చరణ్‌తో కలిసి స్టెప్పులేసి కుర్రకారుని ఉర్రూతలూగించారు నాయిక శ్రుతిహాసన్. పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్న ఈ తార.. ప్రస్తుతం ప్రత్యేక పాటలు, భిన్నమైన కథలతో సినీప్రియుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ నేపథ్యంలోనే ఆమె మరో కొత్త పాత్ర కోసం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు పా.రంజిత్ 'వేట్టువం' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఈ మధ్యే ప్రకటించిన సంగతి తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాలో తమిళ హీరో ఆర్య, శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో అతిథి పాత్రలో తళుక్కున మెరువనున్నారట శ్రుతిహాసన్. ప్రస్తుతం ఆమె పాత్రకు సంబంధించిన చిత్రీకరణ జరుగుతోందని, త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించే అవకాశాలున్నాయని తమిళ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# డెవిల్స్ అన్నీ ఇక్కడే ఉన్నాయ్



మలయాళ కథానాయకులు టొవినో థామస్, నస్లేన్ కె.గఫూర్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న సినిమా 'బ్యాచిలర్ పార్టీ దూ'. అమల్ నీరద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సౌబిన్ షాహిర్, కుంచకో బోబన్, షరఫుద్దీన్ నటిస్తున్నారు. చందూ సలీంకుమార్, రజీషా విజయన్, జ్యోతిర్మయి కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 19న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం తాజాగా టొవినో ఫస్ట్ లుక్ పోస్టర్లని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. 'డెవిల్స్ అన్నీ ఇక్కడే ఉన్నాయ్.. నరకం అంతా ఖాళీగా ఉంది' అనే వ్యాఖ్యల్ని జోడించింది. టొవినో ఓ పోస్టర్లో ఆయుధాలుగా గన్‌లు చేతపట్టి, మరో దాంట్లో భుజం మీద ఉడతతో సీరియస్ లుక్కుల్లో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రాన్ని అమల్ నీరద్ ప్రొడక్షన్స్, ఫహాద్ ఫాజిల్ అండ్ ఫ్రెండ్స్, అన్వర్ రషీద్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# ఓ అమ్మాయిగా అర్థం చేసుకొని నటించారు



పెళ్లి పీటలపైకి ఎక్కిన ఓ అమ్మాయి మనసు కోణం నుంచి కథ చెప్పాలని చేసిన సినిమానే 'క్రేజీ కళ్యాణం' అన్నారు భద్రప్ప గాజుల. ఆయన దర్శకత్వంలో అనుపమ పరమేశ్వరన్, నరేశ్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డేమారి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమే 'క్రేజీ కళ్యాణం'. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తుందీ చిత్రం. ఈ సందర్భంగా భద్రప్ప గాజుల శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ..